TET PAPER 2

# సైన్స్ మెథడాలజీ

## అంశం – బోధనా పద్ధతులు – ఉపగమాలు

1. జీవశాస్త్రంలో ఉపగమాలుగా వాడుతున్న ఆగమన, నిగమన ఉపగమాలు ఏ శాస్త్రంలో ప్రత్యేక బోధనా పద్ధతులుగా వాడబడుతున్నాయి.

   ఎ)రసాయన శాస్త్రం బి) భౌతిక శాస్త్రం సి) గణిత శాస్త్రం డి) సాంఘిక శాస్త్రం

2. బోధనా పద్ధతులు ప్రాథమిక దశలో విజ్ఞాన శాస్త్రం, వ్యవసాయం, పరిశ్రమల మధ్య సన్నిహిత సంబంధానికి ఎక్కువగా ప్రాముఖ్యం ఇచ్చే విధంగా ఉండాలి. అని సూచించిన వారు.

   ఎ) లక్ష్మణ స్వామి మొదలియార్ బి)తారాదేవి రిపోర్ట్

   సి) కొఠారి కమీషన్ డి) జె.జె.థామ్సన్

3. మల్లెపువ్వుకు సువాసన ఉంటుంది. విరజాజికి సువాసన ఉంటుంది. సన్నజాజికి సువాసన ఉంటుంది. ఇవన్నీ రాత్రి వికసిస్తాయి. కాబట్టి రాత్రి వికసించే పూలలో సువాసన ఉంటుంది ఇలా బోధిస్తే అది ఏరకమైన ఉపగమం

   ఎ) ఆగమన బి) నిగమన సి) అన్వేషణ డి) ప్రకల్పన

4. నిర్దిష్ట అంశాలనుంచి సాధారణీకరణలను రూపొందించడాన్ని ఆగమనమని తెలియజేసిన శాస్త్ర వేత్త

   ఎ)జీవన్ బి) ఫౌలర్ సి) అరిస్టాటిల్ డి) ఫ్రాన్సిస్ బేకన్

5. ఆమ్లాలు నీలిలిట్మస్ ను ఎరుపు రంగుకు మారుస్తాయి. అనే విషయాన్ని HCl కు అన్వయించి చెప్పి నిర్థారిస్తే అది ఏ ఉపగమం.

   ఎ) ఆగమన బి) పరికల్పన సి) అన్వేషణ డి) నిగమన

6. ఏ లాటిన్ పదానికి " బిగ్గరగా చదవడం" చదవడం అని అర్థం ఉన్నది.

   ఎ) ల్యాక్టో బి)రిక్టర్ సి) లెక్టేర్ డి)లాఫ్టర్

7. ఒక విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుడు వైజ్ఞానికుల జీవిత విశేషాలను చెప్పటానికి ఏది అనువైన బోధనా పద్ధతి

   ఎ) ఉపాన్యాస పద్ధతి బి) ఉపన్యాస – ప్రదర్శన పద్ధతి

   సి) ప్రాజెక్ట్ పద్ధతి డి)అన్వేషణ పద్ధతి

8. ఉపన్యాస పద్ధతికి ఉన్న ప్రయోజనాలలో ఇది ఒకటి

   ఎ) శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇవ్వవచ్చు

   బి) ఆచరణ ద్వారా అభ్యసన సాధ్యం అవుతుంది

సి) స్పష్టమైన భావ ప్రకటనకు తోడ్పడుతుంది

డి) విద్యార్థుల విషయంలో వ్యక్తిగత శ్రద్ధ చూపే వీలుంది

**9. ఆక్సిజన్ తయారీ విధానాన్ని తరగతి గదిలో ఒక ఉపాధ్యాయుడు స్వయంగా ప్రయోగం చేసి వివరించాడు. అతడు ఏ బోధనా పద్ధతిని అవలంభించినట్లు**

ఎ) ఉపన్యాస పద్ధతి　　బి) అన్వేషణ పద్ధతి

సి) ఉపన్యాస – ప్రదర్శనా పద్ధతి　　డి) ప్రాజెక్ట్ పద్ధతి

**10. మంచి ప్రదర్శనకు ఉన్న లక్షణాలలో లేనిది.**

ఎ) ప్రణాళిక　　బి) లక్ష్యాల స్పష్టత ఉండాలి

సి) ప్రదర్శనలో విద్యార్థుల సహకారం తీసుకోకూడదు

డి) ఉపకరణాలు చిన్నవిగా ఉండకూడదు

**11. కింద తెల్పిన బోధనా విధానాలలో ఏది ఉపన్యాస – ప్రదర్శనా పద్ధతికి సంబంధించింది.**

ఎ) ఉపాధ్యాయుడు తోట పని ద్వారా బోధిస్తాడు

బి) ఉపాధ్యాయుడు హేతువాద పద్ధతిలో విషయాన్ని సేకరించి చర్చా రూపంలో బోధిస్తాడు

సి) ఉపాధ్యాయుడు విద్యార్థులచే ప్రయోగాలు చేయించి బోధిస్తాడు.

డి)ఉపాధ్యాయుడు ఒక త్రిమితీయ సాధనం ఉపయోగించి బోధిస్తాడు.

**12. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతిలో ఉన్న లోపాలలో ఇది ఒకటి**

ఎ) ఆచరించి నేర్చుకోవటం సూత్రానికి స్థానంలేదు.

బి) విద్యార్థి పాఠాన్ని వింటున్నాడని నమ్మలేదు

సి) సిలబస్ పూర్తి చేయడానికి ఎక్కువ సమయం పడుతుంది

డి) ఉపోద్ఘాతానికి మాత్రమే ఉపయోగపడుతుంది

**13. వీటిలో ఏది విద్యార్థి కేంద్రిత బోధనా పద్ధతి కాదు**

ఎ) హ్యూలిస్టిక్ పద్ధతి　　బి) ప్రాజెక్ట్ పద్ధతి　　సి) చారిత్రక పద్ధతి　　డి) వైజ్ఞానిక పద్ధతి

**14. హెచ్.ఈ.ఆర్మ్‌స్ట్రాంగ్ ప్రతిపాదించిన బోధనా పద్ధతి**

ఎ) ఉపన్యాస పద్ధతి　　బి) ప్రాజెక్ట్ పద్ధతి　　సి) చారిత్రక పద్ధతి　　డి) అన్వేషణ పద్ధతి

**15. “ హ్యూరిస్కో” అనే పదం ఏ భాషనుండి తీసుకోబడింది**

ఎ) లాటిన్　　బి) గ్రీకు　　సి) జర్మన్　　డి) ఇంగ్లిష్

**16. అన్వేషణ పద్ధతిలో ఉన్న సోపానాలు ఏ వరుస క్రమంలో ఉంటాయి**

ఎ) నిర్వచించడం – ప్రయోగాలు నిర్వహించడం – వివరించడం – ముగింపు

బి) వివరించడం – ప్రయోగాలు నిర్వహించడం – నిర్వచించడం – ముగింపు

సి) ముగింపు – ప్రయోగాలు నిర్వహించడం – వివరించడం – నిర్వచించడం

డి) ప్రయోగాలు నిర్వహించడం – నిర్వచించడం – వివరించడం – ముగింపు

17. విద్యార్థి స్వయంగా ప్రయోగాలు చేయడానికి అవకాశమున్న బోధనా పద్ధతి

ఎ) ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి  బి) చారిత్రక పద్ధతి

సి) అన్వేషణా పద్ధతి  డి) విశ్లేషణా పద్ధతి

18. 8 వ తరగతి విద్యార్థులకు జీర్ణవ్యవస్థను గురించి చెప్పటానికి మిక్కిలి అనువైన పద్ధతి

ఎ) ఉపన్యాస పద్ధతి  బి) ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

సి) శాస్త్రీయ పద్ధతి  డి) నిగమన పద్ధతి

19. బల్లార్డ్ ప్రకారం ప్రాజెక్ట్ అంటే

ఎ) సహజ వాతావరణంలో చేయబడే సమస్య

బి) పాఠశాలలోనికి దిగుమతి చేయబడిన నిజ జీవిత భాగం

సి) లక్ష్యాల ప్రయోజనం కోసం విద్యార్థి తీసుకునే నిర్మాణాత్మక ప్రయత్నం

డి) వ్యూహ రచనకు యోచించడానికి విద్యార్థులను భాధ్యులుగా చేయడం.

20. ప్రాజెక్ట్ పద్ధతిలోని సోపానాలలో ఇదిలేదు.

ఎ) పరిస్థితి కల్పించడం  బి) వ్యూహరచన

సి) నివేదిక చేయడం  డి) ప్రయోగాలు నిర్వహించడం

21. " తోటను పెంచడం" అనే ప్రాజెక్ట్ కింది వాటిలో ఏ రకానికి చెందినది.

ఎ) మేధా సంబంధ ప్రాజెక్ట్  బి) భౌతిక సంబంధ ప్రాజెక్ట్

సి) ఉత్పత్తి, ప్రాజెక్ట్  డి) వినియోగ ప్రాజెక్ట్

22. డ్రిల్లింగ్ మిషన్ ఉపయోగించడం సురేష్ కార్పెంటర్ దగ్గర చూసి తెలుసుకున్నాడు. అతను ఏ రకమైన ప్రాజెక్ట్‌లో పాల్గొన్నట్లు

ఎ) భౌతిక సంబంధ ప్రాజెక్ట్  బి) ఉత్పత్తి సంబంధ ప్రాజెక్ట్

సి) వినియోగ సంబంధ ప్రాజెక్ట్  డి) మేధా సంబంధ ప్రాజెక్ట్

23. మన చుట్టూ ఉన్న పక్షుల గురించి విద్యార్థులకు తెలియజేయటానికి అనువైన పద్ధతి

ఎ) అన్వేషణ పద్ధతి  బి) ప్రయోగ పద్ధతి

సి) ఉపన్యాస ప్రదర్శన పద్దతి  డి) ప్రాజెక్ట్ పద్ధతి

24. ప్రయోగ పరికరాల సంఖ్య విద్యార్థుల సంఖ్యకు సరి పోకుండా తక్కువగా ఉంటే

ఎ) విద్యార్థులను గ్రూపులుగా చేసి ప్రయోగాలు చేయించటం

బి) ప్రతి విద్యార్థితో ప్రయోగం చేయించటం

సి) ప్రయోగాన్ని భాగాలుగా చేసి ఒక్కొక్క భాగాన్ని ఒక్కో జట్టుతో చేయించటం

డి) అసలు ప్రయోగాలు చేయించక పోవటం

25. శాస్త్రీయ పద్ధతి లోని పరిమితి

ఎ) శాస్త్రీయ వైఖరి ఏర్పడటం బి) సత్యాన్వేషణ జరగటం

సి) సిలబస్ పూర్తి చేయటానికి ఎక్కువ కాలం పట్టడం

డి) మూడనమ్మకాలను పారద్రోలటం

**26. '' అన్వేషణ పద్ధతి'' ద్వారా శాస్త్రీయ పద్దతిని మాత్రమే తెలుసుకుంటారు. అని తెలియజేసిన వారు.**

ఎ) హెచ్.ఈ.ఆర్మ్‌స్ట్రాంగ్ బి) వెస్టలే సి) జె.జె.థామ్సన్ డి) మైఖేల్ జాన్

**27. ఒక ఉపాధ్యాయుడు తన విద్యార్థులకు సమస్య పరిష్కారం ఎలా చేయాలో నేర్పాలని అనుకున్నాడు. అందుకు ఆయన ఎంచుకునే బోధనా పద్ధతి**

ఎ) ఉపన్యాస పద్ధతి బి) ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

సి) అన్వేషణ పద్ధతి డి)చర్చా పద్ధతి

**28. సురేందర్ ఉపాధ్యాయ వృత్తిలో చేరాడు. అతను మంచి సలహదారుడిగా, మార్గదర్శకుడిగా, మిత్రుడిగా ఉండి విద్యార్థికి బోధించాలనుకుంటే అతను బోధించడానికి అనువైన పద్ధతి**

ఎ)చర్చా పద్ధతి బి) చారిత్రక పద్దతి సి) నియోజనా పద్ధతి డి) ప్రాజెక్ట్ పద్ధతి

**29. సమస్య ఎక్కడ ఉత్పన్నమవుతుందో దాని సహజ వాతావరణంలో సమస్య పరిష్కారం కనుక్కోవటం**

ఎ) అన్వేషణ పద్ధతి బి) ప్రయోగ పద్ధతి

సి) ప్రదర్శనా పద్ధతి డి) ప్రకల్పనా పద్ధతి

**30. ప్రాజెక్ట్ అనే మాటకు అర్థం .**

ఎ) పరిష్కరించటం బి) విశ్లేషించటం సి) బహిర్గత పరచటం డి)అన్వేషించటం

**31. A అనే ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించటానికి ఇష్టపడతాడు. B అందుకు భిన్నంగా సహజ వాతావరణంలో విద్యార్థులు తమకుతాము తెలుసుకునే విధంగా చెయ్యాలనుకుంటాడు. B కి ఉపయోగపడే బోధనా పద్ధతి**

ఎ) ఉపన్యాస పద్ధతి బి) ప్రాజెక్ట్ పద్ధతి సి) అన్వేషణ పద్ధతి డి) ప్రయోగ పద్ధతి

**32. '' నేటి మానవులు ప్రపంచాన్ని పెద్దదిగా లేదా అతి చిన్నదిగా చూసి ఆనందిస్తున్నారే తప్ప సహజంగా జీవించడం లేదు.'' – అని తెలిపిన వారు**

ఎ) హెన్రీ డేవిడ్ బి) మైకేల్ జాన్ సి) హిపోక్రేట్స్ డి) హె.చ్.ఈ.ఆర్మ్‌స్ట్రాండ్

**33. అన్వేషణ పద్ధతిలో ఉపాధ్యాయుడు విద్యార్థికి పరిష్కారానికి సంబంధించి సూచనలు ఇలా అందజేస్తారు**

ఎ) మేఖికంగా బి) ప్రొజెక్టర్ ద్వారా సి) సెల్‌ఫోన్ ద్వారా డి) సూచన పత్రం ద్వారా

**34. ఒక ఉపాధ్యాయుడు తన విద్యార్థులచే సబ్బులు తయారు చేయించాడు ఇది ఏ రకమైన ప్రాజెక్ట్**

ఎ) వినియోగ సంబంధ బి) భౌతిక సంబంధ

సి) ఉత్పత్తి సంబంధ డి) మేధా సంబంధ

**35. శాస్త్రీయ పద్ధతిలో సోపానాలు ప్రతిపాదించిన వారు.**

ఎ) వాట్సన్, క్రిక్ బి) బ్రౌన్, హుక్

సి) డార్విన్, లామార్క్ డి) కార్ల్‌పియర్ సన్, కీస్లర్

**జవాబులు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) సి | 2) సి | 3) ఎ | 4) బి | 5) డి | 6) సి | 7) ఎ | 8) సి | 9) సి | 10 సి |
| 11) డి | 12) బి | 13) సి | 14) డి | 15) బి | 16) ఎ | 17) సి | 18) బి | 19) బి | 20) డి |
| 21) బి | 22) సి | 23) డి | 24) ఎ | 25) సి | 26) సి | 27) సి | 28)డి | 29) డి | 30) సి |
| 31) బి | 32) ఎ | 33) డి | 34) సి | 35) డి | | | | | |

SAKSHI